# గద్దల చిన్ని

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



**మధిర, కెరటం న్యూస్**

మధిర పట్టణంలో ఎస్సీ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దల చిన్ని పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, చిన్ని కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు నివాళులర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి. మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త, మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు. మండల నాయకులు పారుపల్లి విజయకుమార్. ఆదిమూలం శ్రీనివాస్ మోదుగు బాబు గద్దల లాలయ్య గద్దల విజయ్ నందిపాటి చిన్నబాబు, చిలక రాజేందర్,చటరీ ప్రసాద్,గద్దల రాకేష్, గద్దల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### డిజిటల్ క్లాస్ రూం ను ప్రారంభించిన

# సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా వైరా పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల నందు శేషు బాబు మరియు వారి మిత్ర బృందం సహకారం తో పాటశాల విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూం మరియు గ్రంథాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు మారాలి

# ప్రత్యామ్నాయ విధానాల పై రైతుల్లో అవగాహన సదస్సులు




**వైరా, కెరటం న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు మారాలని రైతు సంఘాలు సూచిస్తున్న ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై రైతులలో అవగాహన కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో 10 కేంద్రాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం వేదిక పై జాతీయ వ్యవసాయ విధానం ప్రకటిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని అయితే ప్రత్యామ్నాయ విధానంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉండాలని కేసీఆర్ విధాన ప్రకటన కంటే ముందుగానే రైతులు రైతు సంఘాల ప్రతినిధులతో విస్తృత చర్చ జరపాలని బొంతు రాంబాబు విజ్ఞప్తి చేశారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ రంగంలో చొచ్చుకు వస్తున్నాయని చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ రంగంలో నిలబడే పరిస్థితి లేదని ధనిక ,బడా రైతులు మాత్రమే వ్యవసాయ ఉత్పత్తిలో నిలవగలుగుతున్నారని ఉత్పత్తులు పెరిగిన వ్యవసాయం గిట్టుబాటు కానీ దశకు ఇన్పుట్ ఉపకారణల ధరలు పెరగడం ప్రభుత్వాలు అందించే సబ్సిడీలు కుదించడం వల్ల జరుగుతుందని భవిష్యత్తులో సేంద్రియ సాగు పేరుతోఎరువులు రైతులకు అందుబాటులో లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోంది తెలంగాణ రాష్ట్రంలో పంటల బీమా పథకం లేకపోవడం వలన లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులు పరిహారం అందుకు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రైతుల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి కార్పొరేట్ అనుకూల విధానాల మార్పు కోసం రైతుల సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో 10 కేంద్రాల్లో రైతు అవగాహన సదస్సులు జరుగుతాయని వైరాలో బుధవారం రైతు అవగాహన సదస్సు ప్రారంభమవుతుందని రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, కొణిజర్ల మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లెంపాటి రామారావు, వనమా చిన్న సత్యనారాయణ, చెరకు మల్లి కుటుంబరావు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు

### మతిస్థిమితం లేని వ్యక్తులను ఆరోగ్యవంతులుగా చేసి

## వారి కుటుంబాలకు అప్పగించి మానవత్వం చాటుకున్న అన్నం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పత్రికా మిత్రులకి నమస్కారం అండి పత్రికా ప్రకటన 2 టౌన్ పోలీసులు గత సంవత్సరం నవంబర్ నెలలో ఇద్దరు మతించం లేని వ్యక్తులు రాత్రిపూట ప్రజలను భయభ్రాంతులను చేస్తుండగా డైలీ కాల్ ప్రజలు చేయగా స్పందించిన ఖమ్మం టూ టౌన్ పోలీసులు సదరు మతిసించలేని వ్యక్తులను పట్టుకొని అన్నం సేవా ఫౌండేషన్ కి అప్పగించగా అన్నం ఫౌండేషన్ అట్టి మతి చెంచలేని వ్యక్తులను ఆరోగ్యవంతులుగా చేసి అయిన వారి ఆచూకీ కనుగొనగా వీ రీ వివరాలు ఒక యువకుడు బీహార్ కు చెందిన నితీష్ కుమార్ బీఈత్ గ్రామం జిల్లా బీహార్ రాష్ట్రం ఇతని ఫ్రెండు అజిత్ కుమార్ కి అప్పగించడం జరిగినది మరొక యువకుడి ఆచూకీ జార?ండ్ రాష్ట్రం లతేహార జిల్లా డెమో గ్రామానికి చెందిన రాకేష్ సింగ్ సన్నాపు రాదే సింగ్ చెల్లెలు చంటి బిడ్డతో వచ్చి ఆమె పేరు పరితాదేవి వీరు ఇరువురును కుటుంబ సభ్యులకు వీరి ఆధార్ కార్డు పరిశీలించిన టూ టౌన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సమక్షంలో అప్పగించిన అన్నం ఫౌండేషన్ ఈ సందర్భంగా పోలీస్ ఆఫీసర్లు అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడినారు అలాగే ఈ ఇరువురి వ్యక్తులను అప్పగించగా కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచి అన్నం ఫౌండేషన్ ని అభినందించినారు.




**వీరు పేదవారైనందువలన దారి ఖర్చుల నిమిత్తం 3000 రూపాయలను ఇరువురికి అందజేయడం జరిగినది**

**అన్నం సేవ ఫౌండేషన్ వారికి యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఖమ్మం రీజినల్ ఆఫీస్ ఉద్యోగులు** సాముహికంగా దుప్పట్లు, వస్త్రాలు మరియు బియ్యం విరాళం గా ఇచ్చారు.

ఈ కార్యక్రమములో రీజినల్ హెడ్ మురళి పార్థసారథి, ఏజీఎం రాజశేఖరం, ఏజీఎం వెంకటేశ్వరావు, సీఎం సంజయ్ మరియు ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులుప్రారంభించిన జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్



**తిరుమలయపాలెం, కెరటం న్యూస్**

తిరుమలయపాలెం మండల పరిధిలోని జోగులపాడు గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలాయపాలెం జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, జోగులపాడు గ్రామ సర్పంచ్ నల్లబెల్లి లింగన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరీం , ఉపేందర్ , గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు